విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 25, ఏప్రిల్ 2023

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉరవకొండకు చెందిన ఆటో డ్రైవర్ తిమ్మప్ప కుటుంబానికి యువనేత ప్రణయ్ రెడ్డి ఆదేశాలతో సోమవారం వైస్ ఎంపిపి నరసింహులు,ఉప సర్పంచ్ వన్నప్ప, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య,నాయకులు ఉలిగప్ప, వడ్డే ఆంజనేయులు,ప్రకాష్, రామకృష్ణ తదితరులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుడి తల్లి గౌరమ్మ చేతికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పరిసర ప్రాంతాలలో క్షయ వ్యాధితో బాధపడుతున్న 40 మందిని గుర్తించి లయన్స్ క్లబ్ పౌష్టిక ఆహార కిట్లను పంపిణీ చేశారు. సోమవారం స్థానిక లయన్స్ క్లబ్ ఆవరణలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున, ఆధ్వర్యంలో వీటిని అందజేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు లక్ష్మీనారాయణ, బాలచంద్ర, సూర్యనారాయణ, సి. నాగేశ్వరరావు, ఎంసీ నాగభూషణం, జయన్న,గణేష్ బాబు, ప్రభాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రైతుకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలో ఆదివారం రైతు కాయల సూర్యనారాయణ పశుగ్రాసం (గడ్డివాము)అగ్నికి ఆహుతై పూర్తిగా నష్టపోయిన రైతును ఆదుకోవాలనే సంకల్పంతో సోమవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు కాలిపోతున్న గడ్డివామున పరిశీలించి రైతును ఓదారుస్తూధైర్యంగా ఉండాలని పదివేల రూపాయలు అందజేశారు. సి.వెంకటేష్, దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కులాయప్ప, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి ఎం.ఆదినారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, జడేజా, కాయల సురేష్, యాదవ్ మైనార్టీ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ గౌస్, దండు సతీష్, రాయల్, కాయల నారాయణస్వామి, కాయల శివశంకర్, బాబావలి, బోయనరేష్, పిల్లుసాబ్, భాష, సోము తదితరులు పాల్గొన్నారు.

85 శాతం సంతృప్తికరంగా ఉన్నారు

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రభుత్వ పనితీరుపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మెగా సర్వే 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, 85 శాతం మంది పాలనపై సంతృప్తికరంగా ఉన్నట్లు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం మొదలై 15 రోజులు పూర్తి అయిన సందర్భంగా సోమవారం ఐదు మండలాల జేసిఎస్ కన్వీనర్లు, మండల కన్వీనర్లుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేవలం 15 రోజుల్లో 'మా నమ్మకం నువ్వే జగన్-జగనన్నే మా భవిష్యత్' పేరుతో కోటి కుటుంబాలను నేరుగా కలసి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం దేశంలోనే ఒక రికార్డుగా వారు పేర్కొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో సోమవారము నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇగుడూరు రాజా మాదిగ హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం గత 27 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేస్తున్నాం. అయితే అన్ని రాజకీయ పార్టీలు వర్గీకరణకు మేము అనుకూలమే అంటున్నారు. కానీ పార్లమెంట్లో మాత్రం ఏమి మాట్లాడక పోవడం దారుణమన్నారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఏ. నాగరాజు నియోజకవర్గ ఇన్చార్జి ఆర్. శిలువయ్య ఎన్. శివరాముడు జిల్లా యువసేన అధ్యక్షులు బి. పెద్దిరాజు లు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-తాడిపత్రి: మున్సిపాలిటీ సమస్యల, అభివృద్ధి అంశాల పైన చర్చించడానికి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డికి వైసిపి కౌన్సిలర్ రాఘవేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారము పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తూ మున్సిపల్ అభివృద్ధికి అడ్డుపడుతున్నార న్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రంగనాథ రెడ్డి మాజీ కౌన్సిలర్ బాబు వైసీపీ నాయకులు సునీల్, బాబా పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి ఫ్రిడ్జ్ వితరణ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని చింతల వెంకటరమణ స్వామి దేవస్థానం సమీపంలో ఉన్న శ్రీకృష్ణ వృద్ధాశ్రమానికి సోమవారము ఫయాజ్ భాషా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రిడ్జ్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఎంతోమంది అనాథలను, వృద్ధులను చేరదీసి శ్రీకృష్ణ వృద్ధాశ్రమం వారు సేవ చేస్తూ ఉన్నారు. అలాంటి సేవ చేసే వారికి తమ వంతు సహాయంగా ఫయాజ్ భాష సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 18వేలు విలువచేసే ఫ్రిడ్జ్ అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వక్ బోర్డ్ ప్రెసిడెంట్ షాషావలి వైస్ ప్రెసిడెంట్ వై. మహబూబ్ భాష వైసీపీ నాయకులు చవ్వా రాజశేఖర్ రెడ్డి, ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి, ఆగిరప్ప, జునైద్ భాష, ఆలూరు ప్రసాదు లో పాల్గొన్నారు.

స్పందనకు 80 వినతులు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె.శ్రీనివాసరావు సోమవారం నిర్వహించిన " స్పందన " కార్యక్రమంలో 80 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ గారు ముఖాముఖిగా మాట్లాడారు. అంతేకాకుండా జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో పిటీషనర్లను మాట్లాడించారు. చట్టపరిధిలో సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

పకృతి సంరక్షణకు మొక్కలు నాటుదాం

విశాలాంధ్ర - జెఎన్టియుఏ: ప్రకృతి సంరక్షణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటుదామని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జింక రంగా జనార్ధన్ పేర్కొన్నారు. సోమవారం ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ నూతన భవనం సమీపంలో పూర్వ విద్యార్థులు వారి ఆధ్వర్యంలో మొక్కలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. మొక్కలు నాటడంతో పాటు వాటి పర్యవేక్షణ చేపట్టేలా విద్యార్థులకు అనుసంధానం చేసేమన్నారు. విద్యార్థులలో సామాజిక, నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. 250 కొబ్బరి మొక్కలను నాటడం జరిగినదని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ మాట్లాడుతూ.. మొక్కలు మానవ ఆరోగ్య పరిరక్షణ ,జీవన ప్రమాణాల మెరుగులో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. మొక్కలు వాటి జీవితకాలం సమాజ నిర్మాణాలకు తోడ్పాటును అందిస్తాయి అలాగే ప్రతి విద్యార్థి ఉన్నత వికాసంతో పాటు సమాజ అభ్యున్నతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి. సుజాత, యూనివర్సిటీ డైరెక్టర్లు బి. ఈశ్వర్ రెడ్డి సి. శోభా బిందు , కిరణ్మయి , భువన విజయ , పద్మ సువర్ణ , మాజీ ప్రో వి. శంకర్ , బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అనుగుణంగా సీట్ల సంఖ్య పెంచాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ మోడల్ పాఠశాలల్లో పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అధికశాతం మంది కేజీబీవీ మోడల్ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి అవకాశం వచ్చే విధంగా ఆయా పాఠశాలల్లో సీట్ల సంఖ్య పెంచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి డిమాండ్ చేశారు.ఈమేరకు సోమవారం ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలసి జిల్లా కలెక్టర్ గౌతమి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ జిల్లాలో అనేకమంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నా కేజీబీవీ మోడల్ పాఠశాలల్లో అవకాశం రాకపోవడంతో అసంతృప్తితో ఉన్నారని తద్వారా చదువు మానేసే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. పాఠశాలల్లో సీట్లు పెంచి అందరికీ అవకాశం కల్పించాలన్నారు. అంతేకాకుండా మోడల్ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలల్లో ఎమ్మెల్యే, ఎంపీ కోటా కింద సీట్లు పక్క దారి పడుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, నగర సహాయ కార్యదర్శి ఆనంద్ కుమార్, నగర్ నాయకులు ఆనంద్ ,దిలీప్ పాల్గొన్నారు.

గుంతకల్లు : అనంతపురం జిల్లా లో కేజీబివి మరియు మోడల్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లును పెంచాలని సోమవారం గుంతకల్లు ఆర్డిఓ రవీంద్ర కి ఏఐఎస్ ఎఫ్ నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నియోజవర్గం కార్యదర్శి వెంకట్ నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినియులకు చదుకోవడాని అవకాశం కల్పించండని మొరపెట్టుకున్నారు. నాయకులు శేక్షవాలి, ప్రవంత్ ,అక్షేయ్ ,రాము, తేజ పాల్గొన్నారు.

పంచాయతీల్లో సంపద సృష్టి జరగాలి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వాలు ఇచ్చే గ్రాంట్ల మీద ఆధారపడుతున్న గ్రామాలు సొంతంగా ఆదాయం సమకూర్చుకుని సంపద సృష్టించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి ఆకాంక్షించారు. సోమవారం ఉదయం స్థానిక జెడ్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వతంత్రం రాకమునుపు నుంచి ఉన్న గ్రామ స్థాయి పరిపాలన ఆలోచనను మరింత ముందుకు తీసుకువెళుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శనీయమైన గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక గ్రామంలో సమస్య ఉంటే మండలానికో, జిల్లా కేంద్రానికో వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామ స్థాయిలోనే సమస్య పరిష్కారం అయ్యే విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటయిందన్నారు. అదే విధంగా గ్రామ స్థాయిలో కార్యక్రమాలకు స్థానిక పంచాయితీ ఆదాయం నుంచి నుంచి ఖర్చు చేసే రోజులు రావాలన్నారు. పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా 9 కేటగిరీల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన గ్రామ పంచాయతీలకు జిల్లా కలెక్టర్, జెడ్పీ చైర్ పర్సన్ లు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పంచాయతీల ఏర్పాటుకు చట్టబద్ధత తీసుకువచ్చి మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి నాంది పలికిందన్నారు. గ్రామాలు, మండలాలు, జిల్లాలు అని తేడా లేకుండా అన్ని స్థాయిలోనూ అభివృద్ధి జరిగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ నరసింహా రెడ్డి, డీపీఓ ప్రభాకర్ రావు, పంచాయతీ రాజ్ ఎస్ఈ భాగ్య రాజ్, గ్రామ పంచాయతీల సర్పంచులు మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ,వైసీపీ ప్రభుత్వాలకు చరమగీతం పాడాల్సిందే

25 న బహిరంగ సభకు తరలిరండి

సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు జాఫర్, రాంభూపాల్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: కేంద్రంలో ప్రధాని మోదీ రాష్ట్రంలో సీఎం జగన్ గద్దె దిగితేనే అటు దేశం ఇటు రాష్ట్రం సుభిక్షంగా ఉంటాయని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, ఆయా పార్టీల నాయకులతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ సీపీఐ సీపీఎం ఉమ్మడి పార్టీలు గ్రామగ్రామాన చేపట్టిన ప్రచాభేరికార్యక్రమానికి అన్నివర్గాల ప్రజలనుండి సానుకూల స్పందన వస్తోందని ఆయా పార్టీల జిల్లా కార్యదర్శులు జాఫర్, రాంభూపాల్ సంయుక్తంగా తెలిపారు. కేంద్రంలో బీజేపి అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేకపోయారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని, నల్ల ధనాన్ని వెలికి తీస్తామని ప్రతిఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి ఓట్లు దండుకుని గద్దెనెక్కిన నాయకులు నమ్మిన ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు.లాభాల బాటలో నడుస్తున్న లైఫ్ ఇన్సూరెన్స్, విమానయాన సర్వీసులు, రైల్వే, బిఎస్ఎన్ఎల్ తదితర ప్రభుత్వరంగ సంస్థలను అదానీ అంబానీ ల కార్పొరేట్ కంపెనీలకు ధారా దత్తం చేస్తున్నారని దుయ్యబట్టారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకునేందుకు గత రెండు సంవత్సరాలుగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు.మూడు లక్షల కోట్ల రూపాయలు విలువ చేసే విశాఖ ఉక్కు ఆస్తులను కేవలం 33 వేల కోట్ల రూపాయలకు మాత్రమే ప్రధాని మోదీ తన స్నేహితుడు అదానీకి విక్రయిస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నోరు మెదపకుండా ఉన్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా బీజేపీ అధికరంలోకి వచ్చిన తరువాత కులమతాల పేరుతో దళితులు, మైనారిటీలు, ఆదివాసీల పై దౌర్జన్యాలు అరాచకాలు ఎక్కువయ్యాయని దుయ్యబట్టారు. ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాబురావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యుడు ఓబులు ముఖ్య అతిధులుగా హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్లప్ప, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, రామక్రిష్ణ,నారయణ స్వామి, కేశవ రెడ్డి,రమణ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలపై పోరాటం ఆపే ప్రసక్తే లేదు

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించేంత వరకు తమ పోరాటం ఆగదని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. ఎఐటియుసి అనుబంధం ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ ఆశాలకు కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి వచ్చిన 2 వేల కోట్ల నిధులు సీఎం జగన్ ఇతర పథకాలకు మళ్లించాడని విమర్శించారు. తద్వారా 4 ఏళ్లుగా టిబి,లెప్రసీ అలవెన్సులు పెండింగ్ లో పెట్టారని మండిపడ్డారు. అంతేకాకుండా వైసీపీ ప్రభుత్వ హయంలో ఉద్యోగులు,కార్మికుల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదని విమర్శించారు.దీంతో వైసీపీ ప్రభుత్వం కార్మికుల వ్యతిరేకిగా తయారైందన్నారు.

దేశంలో ఏ రాష్ట్రంలోను లేనివిధంగా ఎపిలో ఆశాలకు రిటైర్డ్ మెంట్ ఇస్తున్నారని అలాంటి వారికి 10 లక్షల రూపాయలు బెన్ఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్,ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగవేణి,కార్యనిర్వాహక అధ్యక్షురాలు ప్రమీల,జిల్లా నాయకురాళ్లు ఫాతిమా, చిట్టెమ్మ, పార్వతి, సుగుణమ్మ, హసీనా,గౌతమి,అనీలమ్మ,నాయకులు చంద్రాయుడు, భాష,శివకృష్ణ ,హరికృష్ణ, ఎర్రప్ప,ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణ సమీపంలోని చాబాల రహదారిలో ఆర్యవైశ్య స్మశాన వాటిక ప్రహరీ, మరియు ఆర్చ్ నిర్మాణానికి సోమవారం అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి భూమి పూజ చేశారు. రూ.15 లక్షల ఎంపీ నిధుల నుంచి ఈ పనులను ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. సర్పంచ్ లలిత, జెడ్పిటిసి పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసిం హులు, ఉప సర్పంచ్ వన్నప్ప,ఈఓ గౌస్, అధికారులు, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న,పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, ఆర్య వైశ్య సంఘం నాయకులు తిరుపాల్ శెట్టి,బుసెట్టి రమేష్, చిత్రాల కామిశెట్టి,నరేంద్ర, చెల్లూరు నాగరాజు, కొంజేటి సురేష్,బద్రి, కందూరు జగదీష్, కల్లూరు జగదీష్,ఉదయ భాస్కర్,కల్లూరు వెంకటేసులు, ఎన్సీఆర్ బాబు,బుసెట్టి విశ్వనాత్, పాల్గొన్నారు.

బాలికల కళాశాలకు భవనమెక్కడ కాపు...?

సెల్ఫీ చాలెంజ్తో కాలవ శ్రీనివాసులు ప్రశ్న

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రారంభించిన రాయదుర్గం బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులు నాలుగేళ్లయినా పూర్తి కాలేదని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ప్రశ్నించారు. తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజ్ లో భాగంగా పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలపై రెండో వీడియోను సోమవారం సాయంత్రం విడుదల చేశారు. పాతికేళ్ల రాయదుర్గం ప్రజల కల బాలికల జూనియర్ కళాశాల అని దాన్ని 2017-18 విద్యా సంవత్సరంలో తాము సాకారం చేశామన్నారు. తాను చీఫ్ విప్ గా ఉన్న సమయంలో రాయదుర్గం పట్టణానికి బాలికల జూనియర్ కళాశాలను మంజూరు చేయించానని గుర్తు చేశారు. అప్పట్లో కళాశాల నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించామన్నారు. నాబార్డ్ సాయంతో రూ.52 లక్షల నిధులతో భవన నిర్మాణాన్ని కూడా ప్రారంభించామన్నారు. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి నాలుగేళ్లుగా సదరు పనులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎమ్మెల్యే "కాపు" ఇకనుండయినా సొంత లాభం కొంత ? ఎమ్మెల్యే "కాపు" ఇకనుండయినా సొంత లాభం కొంత మానుకుని రాయదుర్గం అభివృద్ధిపై శ్రద్ధ వహించాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

మృతదేహంతో రోడ్డుపై ఆందోళన

విశాలాంధ్ర-ఉరవకొండ: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తికి ప్రభుత్వం అందిస్తున్న వైయస్సార్ బీమా పథకం వర్తించకపోవడంతో సోమవారం ఉరవకొండలో మృతుని బంధువులు మృతదేహంతో రోడ్డెక్కి ఆందోళన నిర్వహించారు. ఉరవకొండ పట్టణానికి చెందిన తిమ్మప్ప అనే వ్యక్తి ఆటో నడుపుకుంటూ తన సంసారాన్ని పోషించుకుంటున్నాడు. అయితే ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తిమ్మప్ప మృతి చెందారు. అయితే ఆయన కుటుంబానికి మంజూరు కావలసిన వైయస్సార్ బీమా పథకం లబ్ధిదారుల జాబితాలో ఆయన పేరు లేకపోవడంతో బంధువులు తీవ్ర ఆగ్రహావేశాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బంధువులు విలేకరులతో మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్నప్పటికీ కూడా వైయస్సార్ బీమా పథకంలో తిమ్మప్ప పేరును వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా నమోదు చేయలేకపోయారని వారు ఆరోపించారు. తమ కుటుంబానికి న్యాయం జరిగే వరకు కూడా మృతదేహాన్ని తీసుకెళ్లమని ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించారు. ఎంపీడీవో నుంచి కూడా సరైన సమాచారం రాకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రి ముందు రహదారిలో మృతదేహాన్ని ఉంచి ఆందోళన కొనసాగించారు. దీంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు అక్కడ నేలుకున్నాయి. వారి వీధిలో ఉన్న అనేకమంది ప్రజలు కూడా స్వచ్ఛందంగా ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. రహదారికి అడ్డంగా మృతదేహాన్ని ఉంచడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది దీంతో విషయం తెలుసుకున్న ఉరవకొండ అర్బన్ సీఐ హరినాథ్ హుటాహుటిన అక్కడికి చేరుకొని మృతుడి బంధువులకు నచ్చ చెప్పారు సమస్యను మాట్లాడుకోవాలి తప్ప రోడ్డెక్కి ఆందోళన చేయొద్దంటూ వారికి తెలిపారు . అనంతరం సిఐ కూడా ఎంపీడీవో చర్చలు జరిపారు. మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని వారు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

మెడికోల ప్రతిభ అభినందనీయం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్రివెంటివ్ సోషల్ మెడిసిన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అనంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి అధ్యక్షతన మెడికోలకు సామాజిక వైద్యశాస్త్రం, వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై క్విజ్ పోటీలను నిర్వహించగా 45 మంది 15 బృందాలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనంత మెడికల్ కళాశాల కు నోడల్ ఆఫీసర్ గా ఎస్ పి ఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుమన గోపీచంద్ వ్యవహరిస్తున్నారు. ఈ క్విజ్ లో ప్రథమ బహుమతిని సంజు సత్యన్, సాయికిరణ్, విజయసింహారెడ్డి గెలుపొందారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్లు కె ఎల్ సుబ్రహ్మణ్యం, వైద్యులు షారోన్ సోనియా, తెలుగు మధుసూదన్, బి ఆర్ శ్యాం ప్రసాద్,శంకర్ నారాయణ, డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ నిహారిక, డాక్టర్ శ్రీనివా సరావు ప్రశంసా పత్రాలను అందించారు.

మలేరియా పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: మలేరియా వ్యాధి నిర్మూలన, ప్రజలలో అవగాహన కల్పించడం ప్రపంచ మలేరియా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఎం .గౌతమి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమి , జాయింట్ కలెక్టర్ కేత న్ గార్గ్ మలేరియా పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. యుగంధర్ ,బి . గాయత్రి జిల్లా రెవెన్యూ అధికారి , జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు, సహాయ మలేరియా అధికారి కె . సత్యనారాయణ, ఎం పి హెచ్ ఈ ఒ లు గిరిధర్ రెడ్డి, మద్దయ్య, ఎం పి హెచ్ సి ఎస్ లు నూర్ బాషా, శేఖర్ పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-శింగనమల: ముఖ్యమంత్రి హెూదాలో మొట్టమొదటిసారి శింగనమల నియేజకవర్గానికి జగన్ రాక సీఎంరాక కోసం ఎదురు చూస్తున్న నియోజకవర్గ ప్రజలు శింగనముల నియోజకవర్గం నార్పల మండలానికి ఈనెల 26వ తేదీ జగనన్న వసతి దీవెన లాంచింగ్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రానున్నారని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగి ఆకస్మిక బదిలీపై సర్పంచ్ ఆందోళన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం నిమ్మగల్లు గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న అహమ్మద్ ను ఆకస్మికంగా రాయం పల్లి గ్రామానికి బదిలీ చేయడం పట్ల ఆ సచివాలయ పరిధిలో ని రేణమాకులపల్లి గ్రామ సర్పంచ్ బోయ రామాంజనేయులు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కింద కూర్చుని తన నిరసనను తెలిపారు. డిజిటల్ అసిస్టెంట్ ను అదే స్థానంలో కొనసాగించాలని లేనిపక్షంలో గ్రామస్థులతో కలిసి ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామన్నారు.

మహిళల ఆందోళన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఆసరా పథకం కింద మహిళలకు మంజూరైన మొత్తాన్ని అకౌంట్లో జమ చేయాలని కోరుతూ సోమవారం ఉరవకొండ పట్టణానికి చెందిన మహిళలు స్థానిక వెలుగు కార్యాలయానికి తలుపులు వేసి ఆందోళన నిర్వహించారు.

మోడీకి హటావో దేశ్కి బచావో

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ, మతోన్మాద విధానాలపై సిపిఐ - సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం చుట్టుగుంట విశాలాంధ్ర వద్ద ప్రచార భేరిని సిపిఐ ఆత్మకూరు మండల కార్యదర్శి సనప నీళ్లపాల రామకృష్ణ సిపిఐ మండల సహాయ కార్యదర్శి బండారు శివ, మాట్లాడుతూ,బిజెపి ఎన్నికల వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి కే డీ బ్యాచ్లకు కొమ్ముకాస్తుదేశాన్ని సర్వనాశనం చేస్తుందన్నారు. నీరవ్ మోడీ లలిత్ మోడీ కే డి బ్యాచ్ లకు రాచమర్యదలు చేస్తుందని తెలిపారు. నరేంద్రమోడీ వ్యసాయ రంగానికి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యా రంగాన్ని కషాయానికి అప్పచెప్పరన్నారు. లౌకిక వ్యవస్థ పునాదులు ప్రమాదం కదులుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాప్తాడు నియోజకవర్గం ఉపా అధ్యక్షుడు బి రామాంజనేయులు, గోపాల్ నాయక్ ,ముత్యాలప్ప, నల్లమ్మ, చౌడప్ప, తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభను అడ్డుకుంటాం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని బిజెపి కార్యాలయం వద్ద సోమవారం విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్నటువంటి భారీ బహిరంగ సభలను ఏ విధంగా చేసుకుంటారో ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఎందుకంటే నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తోంది. 55 బిసి కార్పొరేషన్ సంబంధించి నిధులు, విధులు ఎటువంటి అధికారాలు లేవు. కనుక మీరు చేసినటు వంటి ప్రజా వ్యతిరేక పాలనను బిజెపి ఓబీసీ మోర్చా తీవ్రంగా ఖండిస్తుంది. ఈ కార్యక్రమంలో పుట్లూరు బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఓబీసీ మండల అధ్యక్షులు రామాంజి యాదవ్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ జిల్లా గ్రంథాలయ కన్వీనర్ గంగాధర్ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రంజిత్ చౌహన్ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు సురేష్ కుమార్ బీసీ నాయకులు ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.

చెర్లోపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-డి.హిరేహాళ్: మండల పరిధిలోని చేర్లోపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ పరమేశ్వరప్ప అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. అర్హత కలిగి సంక్షేమం పథకాలు అందనివారిని గుర్తించి ఆలాంటి వారికి కూడ సంక్షేమం పథకాలను వర్తింపు చేయడమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తునమని తెలిపారు. కాపు రామచంద్రారెడ్డి ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి లబ్దిదారులకు సక్రమంగా అందుతున్నాయి లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కుటుంబానికి ఎంత లబ్ది చేకూరిందో వారికి వివరిస్తూ సంక్షేమం పథకాలు బావుట కరపత్రాలను పంపిణి చేశారు. మీ ఇంటి వద్దకే వచ్చాం ఏసమస్యలేమైనా ఉంటే చెప్పండి అని ప్రజల్ని అడిగారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ భాస్కర బాబు, తహశీల్దార్ బసవకుమర్, ఎంఈఓ తిమ్మప్ప, లక్ష్మినారాయణ, ఏఈ హరికృష్ణ నాయక్, మార్కెట్ యార్డు చైర్మన్ భోజ్ రాజ్ నాయక్, మండల కన్వీనర్ వన్నూర స్వామి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్ర నాథ్ రెడ్డి, గ్రామ సచివాలయం కన్వీనర్ రాళ్ల తిమ్మరెడ్డి, సర్పంచ్లు శ్రీనివాసులు రెడ్డి, మల్లికార్జున, కదాలురు హనుమంతరెడ్డి, నాగలాపురం హనుమంతరెడ్డి, పెద్ద అంజనేయ, ఎంపీటీసీ సభ్యులు కల్యం సురేష్, మండల వైసిపి నాయకులు తాలుకా యాదవ సంఘం అధ్యక్షుడు గొల్ల సురేష్, పులకుర్తి చంద్ర, జయరాం రెడ్డి, గన్ని గౌడ,రవి, తిమ్మన గౌడ,నాగయ్య,బసవరాజు, ఖాసిం పీర, సింగాడి మంజు, నరసింహ, హిర్దేహాల్ మంజునాథ,రుద్రేశ్,చంద్ర,గ్రామ సచివాలయం ఉద్యోగులు,గ్రామ వాలంటీర్లు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com కర్నూలు, మంగళవారం 25, ఏప్రిల్ 2023

రాజకీయ కక్షతోనే అంగన్‌వాడీ ఉద్యోగం తొలగింపు

గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యేను నిలదీసిన భారతి

విశాలాంధ్ర-గోరంట్ల: రాజకీయంగా బీసీలనే కక్షతోనే తన అంగన్వాడీ టీచర్ ఉద్యోగానికి అనవసరంగా ఫిర్యాదులు చేస్తూ అనవసరంగా తనను సస్పెండ్ చేయించారని సస్పెండ్ చేయించారని మాజీ అంగన్వాడీ టీచర్ భారతి ఆవేదన వ్యక్తం చేసింది, పెనుకొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకర్ నారాయణ నిర్వహించిన గడపగడప కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఎదుట తనకు తీవ్ర అన్యాయం జరిగిందని పార్టీని దాదాపు పదియేళ్లకు పైగా నమ్ముకుంటే ఇలాగే వేధింపులు గురిచేసి తమను ఉద్యోగం నుండి తొలగిస్తారా అంటూ ఎమ్మెల్యే ఎదుట వాగ్వాదానికి దిగడంతో ప్రజాప్రతినిధులు పోలీసులు ఆమెను అక్కడి నుండి పంపించే ప్రయత్నంలో నోరు కొట్టుకుంటూ వెళ్లిపోయింది, పంచాయతీకి చెందిన శంకర్ రెడ్డి మాట వినలేదని ఆకస్సు తో తన ఉద్యోగానికి ఇబ్బందులకు గురి చేస్తూ సస్పెండ్ చేయించాలని ఇలాంటివారు జీవితంలో బాగుపడరని శాపనార్థాలు పెడుతూ వెళ్లిపోయింది. జరిగిన సంఘటన సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంది.

నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయండి

విశాలాంధ్ర-తనకల్లు: పాలక పక్షం నిర్లక్ష్యం వీడి నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామంలో సర్వే నంబర్ 181, 182, 183, 184 185 లో ఉన్న ప్రభుత్వ భూమిలో పేదలకు పట్టాలివ్వాలని సోమవారం ఆ స్థలాల్లో జెండాలు పాతి భూ పోరాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేదలకు అండగా ఉంటు ఒదని, స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన పేదల కోరికలు కనీసం ఇంటి స్థలం ఇల్లు నిర్మిం చుకోవడం నెరవేరలేదన్నారు. అనువైన ప్రభుత్వ భూములు ఎన్ని ఉన్నా పేదలకు మాత్రం అణువు గాని చోట నివాసయోగ్యం లేని స్థలాలలో పట్టాలి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. బొంతలపల్లి తో పాటు చుట్టూ ఉన్న గ్రామ ప్రజలందరూ మొలకలచెరువులో దిన కూలీలుగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, వారికి నివాసయోగ్యమైన బొంతలపల్లి పొలంలో ఇంటి పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకునేలా బాధ్యత తీసుకోవాలని, ప్రభుత్వ అధికారులను, పాలకులనుడిమాండ్ చేశారు. ఇదే ప్రాంతంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని, మిగిలిన ఈ భూమినైనా పేదలకు పట్టాలివ్వాలని కదిరి డివిజన్ కార్యదర్శి కదిరప్ప తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప, మొలకలచెరువు ప్రధాన కార్యదర్శి అంజనప్ప, రైతు సంఘం మండల కార్యదర్శి ఇక్బాల్, అధ్యక్షుడు చౌడప్ప యాదవ్, సహాయ కార్యదర్శి కరీముల్లా తో పాటు నాయకులు ఆయా గ్రామాల నిరుపేదలు పాల్గొన్నారు.

నేడు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రాక

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: బిజెపి ప్రభుత్వంలో దేశ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలందరికీ వాస్తవాన్ని తెలియజేయడానికి మంగళవారంధర్మవరం కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, చేరుకుంటున్నారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, పట్టణ కార్యదర్శి రవికుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

సీనియర్ అసిస్టెంట్ మృతి

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గురుదత్త ప్రసాద్ సోమ వారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందాడు. గురుదత్తప్రసాద్ స్వంత గ్రామ రామగిరి మండలం అయినప్పటికీ తనకల్లు మండలంలోని ముళ్ళోళ్ళపల్లిలో నివాసమున్నాడు. తనకల్లు, నల్లచెరువు మండలాలలో వీఆర్వో, ఆర్ఐగా విధులు నిర్వహిస్థు సీనియర్ అసిస్టెంట్ గా పధోన్నతి పొంది నల్లచెరువు తహశీల్దార్ కార్యాలయంలో ప్రస్థుతం విధులు నిర్వహిస్థున్నారు. మంచివ్యక్తిని కోల్పోయామని తోటి ఉద్యోగులు సానుభూతిని వ్యక్తం చేశారు. మృతునికి బార్య, కుమార్తె, కుమారుడు వున్నారు. ఎంపీపీ రమణా రెడ్డి అయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణమునందు సోమవారం సత్య సాయి బాబా ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పెనుకొండ వాసులందరికీ సంకీర్తనలు వినిపిస్తూ , హెచ్ఎంటి కాలనీలో ఉన్నటువంటి భజన మందిరం వరకు నగర సంకీర్తన చేసి, భజన మందిరంలో స్వామివారికి కర్పూర నిరాజనం ఇచ్చి, తీర్థ ప్రసాదాలు ప్రజలకు అందజేశారు. తదుపరి మధ్యాహ్నం నారాయణ సేవలో భాగంగా ఊరు వాకిలి ఆంజనేయస్వామి గుడి వద్ద శ్రీ సత్య సాయి చలివేంద్రం పక్కన అన్నదానాన్ని, వాటర్ పాకెట్లను 12 గంటల నుండి2-00 గంటల వరకు 350 మందికి మహా నారాయణ సేవ ప్రసాదం అందజేసినారు. సాయంకాలం భజన మందిరం నందు స్వామి వారి భజన కార్యక్రమం జరుగును, ఈ కార్యక్రమానికి సహకరించిన భక్తాదులకు దాతలకు ప్రత్యేక ధన్యవాదాలనీ శంకర్ సత్యసాయి తాలూకా సేవా సమితి అధ్యక్షులు తెలిపారు.

పేదల రక్తాన్ని పీల్చి పిప్పిచేస్తున్న మోదీని గద్దె దింపాలి

విశాలాంధ్ర-కదిరి: పేదల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్న జిత్తుల మారి మోడీని గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల,31,32 వార్డులలో ఇంటింటికి వెళ్లి మోదీ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తూ కర పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వేమయ్య మాట్లాడు తూ ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని, ప్రభుత్వ సంస్థలన్నీ ఏకపక్షంగా అమ్మకానికి పెట్టి దోచిపెడుతున్నారన్నారు. అప్పులు ఆంధ్రులకు ఆస్తులు అంబానీలకు కట్ట పెట్టి సంపన్న వర్గాలకు కొమ్ము కాస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని, ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, విదేశాలలో మూ లుగుతున్న నల్లధనాన్ని తెల్లదనంగా మార్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు వారి ఖాతాలో జమ చేస్తానన్న వాగ్దానాలు ఏమయ్యాని ప్రశ్నించారు. మోదీ 8 ఏళ్ల పాలనలో లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారని దుయ్యపట్టారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, అమరావతి రాజధాని నిర్మాణం, రైల్వే జోన్, రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ హామీ ఏమైందని ప్రశ్నించారు. దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ లౌకిక వాద పరిరక్షణకు తూట్లు పొడుస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న మోడీ పాలన పై ప్రజలు విసుగెత్తి ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.పేదల పక్షాన పోరాడేది వామపక్షాలు మాత్రమే నన్నారు. పథకాల పేరుతో ప్రజాధనాన్ని పంచి పెడుతూ రాష్ట్రాభివృద్ధిని గాలి కొదిలేశారన్నారు. జగన్ మోహన్ రెడ్డి దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న సీఎం జగన్ కేంద్రాన్ని పల్లెత్తు మాట అనడం లేదని నిందించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను స్వస్తి పలకాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాతం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీ నియోజకవర్గ కార్యదర్శి కదిరప్ప, పట్టణ కార్యదర్శి లియాకత్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మధు నాయక్,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గోరంట్ల: గోరంట్లలో సిపిఐ ప్రచార బేరి కరపత్రాలను గోరంట్ల బస్టాండ్ నందు సోమవారం సీపీఐ నాయకులు విడుదల చేశారు. బిజెపి-ఆర్ ఎస్ ఎస్ నాయకత్వంలో దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు, ప్రతీ వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలేని సమయమిదని, లేకుంటే మనందరి భవిష్యత్తూ చీకటిమయమైపోతుందన్నారు, మోడీ - అమిషాలు ఎస్ కూటమి అన్నదమ్ములు కలిసి మెలిసి ఉండవలసిన ప్రజలమధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తున్నది. మరోవైపు అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచిపెడుతున్నదన్నారు, డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, వ్యవసాయ ఉపాధ్యక్షుడు గంగాధర, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జేసీ రమణ, సిపిఐ మండల కార్యదర్శి సుధాకర్, సిపిఐ సహాయ కార్యదర్శి సురేష్ బాబు ఎస్ఎఫ్ఐ అరుణ్ కుమార్ రెడ్డి మండల సభ్యులు బ్రహ్మాచారి. రామకృష్ణ, వెంకటేష్ ,మనోహర ,శంకర, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

ఘనంగా 12వ ఆరాధన మహోత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని పలుచోట్ల పుట్టపర్తి సత్య సాయి బాబా పన్నెండవ ఆరాధనా మహోత్సవాలను సోమవారం నాడు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ వద్ద ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు భజన సంకీర్తనలు గావించారు. అనంతరం దాదాపు 1800 మందికి భోజన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించా మనీ కన్వీనర్ నామ ప్రసాద్ తెలిపారు. అనంతరం పాండురంగ స్వామి దేవాలయంలో గల సత్య సాయి భజన మండలి వారు భజన కార్యక్రమం తో పాటు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తూ, వందలాది మందికి మందులను పంపిణీ చేశారు. తదుపరి దేవాలయంలోనే 650 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని సేవాదళ్ సభ్యులు శేషాచారి, సాంబశివుడు, నాగిరెడ్డి, జనార్ధన, శీన, కాకుమాని సాగర్ లు తెలిపారు

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-ఎన్పీకుంట: మండల పరిధిలోని గూటిబైలు పంచాయితీ తిమ్మమ్మ మర్రిమాను అంగన్ వాడి సెంటర్ ను సోమవారం హిందూపురం జనరల్ హాస్పిటల్ సూపరెండేంట్ డాక్టర్ రోహిత్ కుమార్ తనిఖీ చేశారు.అంగన్వాడీ సెంటర్ లో చిన్న పిల్లలు ఎంతమంది వున్నారు , వారి ఆరోగ్యం ఎలా ఉన్నది , మెనూ ప్రకారం పెడుతున్నార లేదా , మొదలగు విషయాలను పిల్లల తల్లిదండ్రులను అడిగి తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమములో యన్.పి.కుంట పి.హెచ్.సి. ఆరోగ్య విస్తరణ అధికారులు లక్ష్మీనారాయణ , రాఘవేంద్ర , హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ , హెల్త్ స్టాఫ్ నిరీషా , అంగన్వాడీ రామాంజనమ్మ , ఆయా పాల్గొన్నారు.

26న గ్రౌండింగ్ మేళా

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని పోతుల నాగేపల్లి లేఅవుట్లో ఈనెల 26, 27వ తేదీలలో (రెండు రోజులు) గ్రౌండింగ్ మేళాలో ఇంటి నిర్మాణాలను చేపట్టాలని, కావున పెండింగ్ లో ఉన్న ఇంటి లబ్ధిదారులు అందరూ కూడా పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఇంటి పట్టాలు పొంది ఇంతవరకు ఇంటి నిర్మాణం చేపట్టని వాళ్లు, పునాది వేసిన వాళు), గుణాది వేసిన వాళ్ళు, తదితర ఇంటి నిర్మాణంలో ఇంకా అసంపూర్తిగా ఉన్న లబ్ధిదారులందరూ కూడా తప్పనిసరిగా ఈ గ్రౌండ్ మేళా కార్యక్రమంలో పాల్గొనాలని వారు తెలిపారు.

ఉపాధ్యాయు ఖాళీలను భర్తీ చేయాలి

విశాలాంధ్ర-గోరంట్ల: త్వరలో నిర్వహించనున్న మెగా డీఎస్సీ లో ఉర్దూ మీడియం ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్ (రూట ఏ పి) అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లయన్ ఇమాం బాషా, సయ్యద్ ఇక్బాల్ , కార్యనిర్వహక అధ్యక్షులు కె. ఫైరోజ్ అహ్మద్ లు డిమాండ్ చేశారు, గత ఐదు సంవత్సరాలుగా సరిపడ ఉపాధ్యాయులు లేక ఉర్దూ మీడియం విద్యార్థులు ఎంతో నష్ట పోయారని, రాబోయే డీఎస్సీ లో మెరిట్ ఆధారంగా ఖాళీలన్నింటిని, భర్తీ చేయాలనీ వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు,వేల సంఖ్య లో అభ్యర్థులు ఉర్దూ మీడియం డీఈడీ, బి ఈడీ పూర్తి చేసి డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారనీ , వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి పాఠశాలల పునఃప్రారంభం నాటికి టీచర్ల ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని వారు తెలిపారు.

ఘనంగా సత్య సాయి బాబా ఆరాధన

విశాలాంధ్ర-కొత్తచెరువు: సత్య సాయి బాబా 12 వ ఆరాధన కార్యక్రమాలు సత్యసాయి భక్తులు ఘనంగా నిర్వహించారు. కొత్తచెరువులో సత్యసాయి భజన మందిరంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పుట్టపర్తి రోడ్డు నందు హెూటల్ అంజి అన్నదానం పండ్లు పంపిణీ చేశారు. సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి బాబా భక్తులు పాల్గొన్నారు.

ప్రజాస్పందన అమోఘం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణము నందు సోమవారం స్థానిక శాసనసభ్యులు కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి సమావేశము నందు శాసనసభ్యులు శంకర్ నారాయణ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడానికి నవరత్నాల అజెండాతో ప్రజలకు తీసుకెళ్లిన విషయాన్ని మరియు అజెండాలో ఉన్న అంశాలను ప్రజలకు అందించడంలోనూ రాష్ట్ర ప్రభుత్వము నూటికి నూరు శాతం విజయవంతము అయింది. ఈ కార్యక్రమాన్ని ప్రజల యొక్క స్పందనను తెలుసుకోవడానికి జగనన్నే మా నమ్మకం జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని విస్తృతంగా గ్రామాలలో గడపగడపకు వెళ్ళినందున ప్రజల నుంచి మంచి స్పందన ఏర్పడిందదన్నారు. ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్, కన్వీనర్లు బాబు, నరసింహులు, నారాయణరెడ్డి, వెంకటరత్నం, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కొండలరాయుడు , నారాయణస్వామి, కృష్ణారెడ్డి, సమరసింహారెడ్డి, రాజగోపాల్ రెడ్డి ,గోపాల్ రెడ్డి, మారుతి ,సోమశేఖర్ రెడ్డి, భాస్కర్, పాల్గొన్నారు.

ముగిసిన హాకీ పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన జిల్లా హాకీ టోర్నమెంట్ ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు ఉత్సాహవరతంగా కొనసాగింది. చివరి నాలుగవ రోజు సోమవారం ఈ కాకి క్రీడా పోటీలు ముగిసాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ లింగం నిర్మల, మున్సిపల్ వైస్ చైర్మన్లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు,(సాయిరాం) హాజరైనరు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రభుత్వం ఎన్నో రకాలుగా అభివృద్ధి పరుస్తుందని, విద్యార్థి దశ నుండే చదువుతోపాటు క్రీడల్లో కూడా ఆసక్తి చూపాలని, క్రీడల్లో మంచి ప్రతిభ కనపరిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్నాయన్నారు. తాను కూడా విద్యార్థి దశలో చదువుతోపాటు క్రీడల పట్ల మంచి ఆసక్తిని చూపే వాడిని తెలిపారు. ధర్మవరం క్రీడలకు నిలయంగా మారిందని, జిల్లా ,రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎదిగే విధంగా క్రీడాకారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తదుపరి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇచ్చిన హామీ మేరకు సోమవారం ఫైనల్లో విశాఖపట్నం వర్సెస్ ఎన్టీఆర్ జిల్లా పోటీ పడగా విశాఖపట్నం విజేతగా నిలిచింది-స్కోరు 3- 2 , వీరికి విన్నర్స్ గా రావడంతో 50 వేల రూపాయలు, రన్నర్స్ గా ఎన్టీఆర్ జిల్లా జట్టుకు 25వేల రూపాయలు, తృతీయ బహుమతిగా తిరుపతి జిల్లా జట్టుకు పదివేల రూపాయలను నగదును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం విజేతలందరికీ కూడా కృతజ్ఞత అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏపీ హాకీ ఉపాధ్యక్షులు, శ్రీ సత్య సాయి జిల్లా హాకీ జనరల్ సెక్రెటరీ సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఈ హాకీ క్రీడలు లేట్ బిఎస్ రాయుడు మెమోరియల్ 13వ హాకీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంటర్ డిస్టిక్ సీనియర్ మెన్ హాకీ ఛాంపియన్షిప్-2023 నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ హాకీ ని విజయవంతం చేసిన వారందరికీ ప్రత్యక్షంగా పరోక్షంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లు మెమెంటోళ్లను అందజేశారు. అనంతరం .ఈ కార్యక్రమంలో జి జి ఎఫ్ జిల్లా కార్యదర్శి అంజన్న, చాణిక్య రాజు, ఉడుముల రామచంద్ర, హ సేన్,చందు ,అరవింద్ గౌడ్ ,మారుతి ప్రసాద్, గౌరీ ప్రసాద్, అస్సలామ్, కిరణ్ కుమార్,అంజన్న తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలో అక్రమాలుపై చర్యలు తీసుకోని అధికారులు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీలో గత మూడు సంవత్సరాలుగా తవ్వేకొద్దీ అక్రమాలు బయటపడుతున్న ఉన్నత అధికారులు వీటి పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డి. ఆంజనేయులు, సిపిఐ నాయకులు గౌస్ తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పనిచేసిన కార్యదర్శి జై చంద్ర గతంలో పనిచేసిన ఈవో ఆర్ డి నటరాజులు వీరు పంచాయతీ సొమ్మును పంచాయతీ ఖాతాకు జమ చేయకుండా వారి సొంత అవసరాలకు ఉపయోగించుకున్నారు. ప్రజల నుండి పన్నులు వసూళ్లు చేసి ఆ సొమ్మును కూడా పంచాయతీ పార్ట్ టైం సిబ్బంది వారి సొంత అవసరాలకు వాడుకున్నారు. దాదాపు ఒక కోటి రూపాయలు స్వాహా చేసిన కూడా ఇప్పటికీ ఆ నిధులను వారి నుండి వసూళ్లు చేసిన పాపాన పోలేదన్నారు. ఇందులో ఇద్దరు కార్యదర్శులు సస్పెన్షన్కు గురయ్యారు. మిగిలిన వారి పైన ఇప్పటికే చర్యలు తీసుకోలేదన్నారు. ఉన్నతాధికారులకు కూడా మామూలు అందుతున్నందునే ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు . ముఖ్యంగా తాగునీరు, వీధిలైట్లు, పారిశుద్ధ్యం పనులు నిర్వహించాలని సూచించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ డిపిఓ స్పందించి ఈ అవినీతిపైన విచారణ నిర్వహించి బాధితులపై చర్యలు తీసుకోవాలని కోరారు లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంయుక్త జిల్లా కార్యదర్శి జయలక్ష్మి, సిపిఐ మండల నాయకులు వెంకటనారాయణ, రమణమ్మ, ఈశ్వరమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సెల్ఫీలకు ఎమ్మెల్యే సవాల్

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణము నందు సోమవారం ఎమ్మెల్యే శంకర్నారాయణ వారి కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులలో సెల్ఫీల గోల ఎక్కువైందని, అభివృద్ధి చేసింది తక్కువ సెల్ఫీలు తీసుకుంటున్నది ఎక్కువ జిల్లా వ్యాప్తంగా పరిటాల సునీతమ్మ, పల్లె రఘునాథరెడ్డి, మామ కోడళ్ళు బీకే పార్థసారథి, సవితమ్మల సెల్ఫీలు అకల్పితం, బుటకపు వ్యవహారాలు గొల్లపల్లి రిజర్వాయర్ రాజశేఖర్ రెడ్డి హయంలో ఎంతో సొమ్ము గొల్లపల్లి రిజర్వాయర్ కు వెచ్చించారు. మీరు మీ తేదేపా ప్రభుత్వంలో తొమ్మిదేళ్ళళ్ళలో వెచ్చించింది కేవలం తొమ్మిది కోట్లు మాత్రమే, మీ సెల్ఫీ పిచ్చి మాని మా అభివృద్ధి చూడండి,ఎపిని అభివృద్ధి బాటలో నడపడం చూడండి,మీ బోల్లీ బాబును బుల్లి బాబు లోకేష్ ను చుసి కియా ఇకడికి రాలేదు. మా రాజశేఖర్ రెడ్డి మరియు జగనన్నను చూసి ఈ కంపెనీలు వచ్చాయిమీ తొక్కలో సెల్ఫిల డ్రామాలు ఆపండి,పెనుకొండకు రోడ్లు వేసింది, కొండ పై రొడ్లు వేసింది మేమే,మా ప్రభుత్వమే,మీ మామ కోడళ్ళ డ్రామాలు ఆపండి మీ గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? మేము మా ప్రభుత్వము వచ్చిన నాలుగేళ్లలో అభివృద్ధి గురించి శ్వేత పత్రము విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామనీ, వైయస్సార్సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులు రాజశేఖర్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి పనులను చూపించుకొని సెల్ఫీలు దిగడం ఎంతవరకు సమంజసం అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి, వెంకటరత్నం, శ్రీకాంత్ రెడ్డి, కొండల రాయుడు, రామాంజనేయులు, నారాయణరెడ్డి, పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు అభినందనలు

విశాలాంధ్ర-పుట్టపర్తి : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరిచి అవార్డులు పొందిన సర్పంచులను పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ అరుణ్ బాబు అభినందించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా వ్యాప్తంగా 8 గ్రామ పంచాయతీలు, ఉత్తమ అవార్డులకు ఎంపిక కాగా, వారికి ప్రశంస పత్రాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. బత్తలపల్లి మండలం అప్పరా చెరువు సర్పంచ్ శారదమ్మ, కార్యదర్శి అలివేలమ్మ, చిలమత్తూరు మండలం కోడికొండ పంచాయతీ, సర్పంచ్ లక్ష్మి దేవమ్మ, కార్యదర్శి నాగరాజు, గోరంట్ల మండలం వానవోలు సర్పంచ్ శ్రీరాములు, కార్యదర్శి బాబ్ జాన్, తనకల్లు మండలం బొంతలపల్లి సర్పంచ్ పూల లత, కార్యదర్శి ఉదయ్ కుమార్, నల్లచెరువు మండలం తవలం పంచాయితీ సర్పంచ్ మల్లికార్జునమ్మ, కార్యదర్శి విజయ్ కుమార్, తలుపుల మండలం తలుపుల పంచాయతీ సర్పంచ్ పల్లె శ్రీలత, కార్యదర్శి మాధవరెడ్డి, చెన్నె కొత్తపల్లి మండలం మేడాపురం సర్పంచ్ రామాంజనేయులు, కార్యదర్శి అనిల్ కుమార్, ధర్మవరం మండలం గొట్లూరు సర్పంచ్ నరసమ్మ, కార్యదర్శి గణేష్ రెడ్డి లు అవార్డులు అందుకోన్న వారిలో ఉన్నారు. డిఆర్ఓ కొండయ్య, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి విజయకుమార్, డి ఎల్ డి ఓ లు శివారెడ్డి, బాలాజీ, శివకుమార్ పాల్గొన్నారు.



మలేరియా వ్యాధి నిర్మూలనకు కృషి చేయండి: మలేరియా నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో మంగళవారం 25వ తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని గోడ పత్రికలను కలెక్టరు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. దోమలు వృద్ధి కాకుండా చర్యలు తీసుకోవాలని ఇంటి పరిసరాల్లో నీటి నిలువలు లేకుండా చూడాలని ఆదేశించారు. డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ కృష్ణారెడ్డి, డాక్టర్ కుల్లాయప్ప నాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్పీటీసీకి అగౌరవం

విశాలాంధ్ర - అగళి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్ కు స్టేజ్ పైన అవకాశం కల్పించకుండా అధికారులు అగౌవరపరిచారు. దీంతో చేసేది లేక పక్కన కుర్చీలో కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేదిక పైన ఎంపీడీవోతోపాటు సర్పంచులు కు చోటు కల్పించారు. కానీ జిల్లా పరిషత్ సభ్యులను వేదిక పైన అవకాశం కల్పించకపోవడం శోచనీయం. ఈ విషయంపై ఎంపీడీవో నరేంద్ర కుమార్ దృష్టికి తీసుకెళ్లగా జెడ్పిటిసి ఆలస్యంగా రావడం కారణంగా అవకాశం కల్పించక పోయామని సమాధానం ఇచ్చారు.

మిషన్ వాత్సల్య పై ప్రచారం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పై బిజెపి శ్రేణులు నారాయణస్వామి, తలారి గణేష్, సయ్యద్ బాబయ్య, సంతోష్, సాహిద్ ,నబి రసూల్, మల్లేనిపల్లి రాజు, రామాంజనేయులు తమ ప్రచారాన్ని 23వ వార్డులో సోమవారం కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం పై ఇంటింటా అవగాహన కల్పిస్తూ, తల్లి,తండ్రి లేని పిల్లలకు, విడాకులు తీసుకున్న మహిళల పిల్లలకు, దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్న వారికి 18 సంవత్సరాల వరకు ఒక్కొక్కరికి రూ.4,000 ప్రకారం అదేవిధంగా ఇద్దరు ఉన్న పిల్లలు ఉన్న ఎనిమిది వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. కావున వాడు ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ మరి కొంతమందికి తమ ద్వారా ప్రచారం చేయాలని వారు కోరారు.

ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ పట్ల సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది పెరగడంతో, రోగులకు మంచి వైద్యాన్ని అందించడం పట్ల, స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ పద్మలతను వైద్యులను అభినందిస్తూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం వారు ఆకస్మికంగా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆక్సిజన్, ఎక్రే, నిల్వ ఉంచిన మందుల గది, ఓపి విభాగంలో వైద్యులు అందిస్తున్న తీరు, పలు రికార్డులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ పద్మలతతో పాటు వైద్యులు నజీర్, నాగ ప్రసాద్, ఇందు రేఖ, జయప్రకాశ్ రెడ్డి, ఉమాదేవి, కిరణ్, సురేఖ నర్సింగ్ సూపరెంటెంట్ రమాదేవి, హెడ్ నర్స్ మేరీ సరళ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండల పరిధిలోని ఒరువాయి గ్రామ పంచాయతీలో మారిసెట్టి పల్లి, చెరువువాండ్ల పల్లిలో సోమవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి పాల్గొన్నారు. అధికారులు, నాయకులు పూల మాలలు, మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పథకాలు అమలుతీరును లబ్దిదారులు ను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. సత్వరమే పరిష్కారం కాని సమస్యలనుపై అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఎంపీపీ రమణా రెడ్డి, ఎంపిడివో శకుంతల, వైస్ ఎంపీపీలు నారాయణ స్వామి, రామలక్ష్మమ్మ, కో ఆప్షన్ సభ్యులు ఎంపీటీసీలు, జె సి ఎస్ ఇన్చార్జులు, సర్పంచులు, వివిధ శాఖల చైర్మన్ లు, డైరెక్టర్లు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు. వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.